RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 352 పేజీలు - 08 మంగళవారం 11 నవంబర్ 2025

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

### - 24 క్యారెట్ల బంగారం ధర 1, 23, 220కి చేరిక

**తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్10:** ఇటీవలి కాలంలో వరుసగా తగ్గుతూ వస్తున్న బంగారం ధర సోమవారం మళ్లీ పెరిగింది. తీసుకుంది. 10వతేదీ ఉదయం 9 గంటల తర్వాత బంగారం ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 23, 220కి చేరింది. గతంతో పోల్చుకుంటే దాదాపు రూ.1200 పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 11, 950కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే దాదాపు రూ.1100 పెరిగింది.ఇటీవల ధర బాగా తగ్గడంతో కొనుగోళ్లు పెరగడమే ఈ పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఇక, ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 23, 370కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 13, 100కి చేరుకుంది.ఇక వెండి ధరల్లో కూడా భారీ పెరుగుదల నమోదైంది. కేజీకి 2,500 రూపాయల మేర వెండి ధర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 1, 67, 000గా ఉంది. ఇక, ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1, 55, 000గా ఉంది. పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు మిక్షించుకోవాల్సి ఉంటుంది.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు









## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

- పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మిగతా2లో...




## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

- 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్
- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**తొలి అక్షరం/పాట్నా, నవంబర్ 10:** బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. మిగతా2లో...

## మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం




## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,నవంబర్10:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని మిగతా2లో...

## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10:** శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో మిగతా2లో...



## ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

### - ఆరా తీసినా ప్రధాని మోడీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 10:** ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు, ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను దిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్ద వచ్చి మిగతా2లో...

## అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం



**తొలి అక్షరం/అమరావతి,నవంబర్10:** ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ మిగతా2లో...

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

### - ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10:** భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం

మిగతా2లో...



## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

- ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్
- చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని

మిగతా2లో...



# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 10: దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయ అని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# మాయమైన మనిషి అందెశ్రీ





తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 10: మనిషిన్న వాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా రు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎలాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎలాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)



జయ కేతనం' రచించి తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అందెశ్రీ హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుందని తెలిపారు. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారని అన్నారు. తెలంగాణ జానపదాలపై, మాండలికంపై పట్టు కలిగిన రచయిత ఆయన అని కొనియాడారు. పలు సినీ గీతాలు రచించారని.. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు?' గీతం వింటే సమాజాన్ని అందెశ్రీ ఎంతగా చదివారో అర్థమవుతుందని అన్నారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు.తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

# ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

(మొదటి పేజీ తరువాయి)

ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు చెప్పారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఎర్రకోట సమీపంలోని ఓ కారులో జరిగిన పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ ఘటన తీవ్ర బాధాకరమని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

# మరో పది కార్పోరేషన్లకు డైరెక్టర్లు

- ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

తొలి అక్షరం/అమరావతి, నవంబర్ 10: కూటమి ప్రభుత్వం మరో పది కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. ఒక్కో కార్పొరేషన్‌కు దాదాపు 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. తెదేపాతోపాటు జనసేన, భాజపా నేతలకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రాధాన్యత ఇచ్చింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు, ఎస్సీ కమిషన్, మైనార్టీ కమిషన్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు, కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోమటి/కళింగ, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది.

# విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఛైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించాడని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# షాద్‌నగర్ కీర్తి కిరీటం

**కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్‌కు లెజెండరీ లైఫ్ టైం లెగసి అవార్డు**

**నంది అవార్డు గ్రహీత, న్యూ పవర్ కుంగ్ ఫు కోచ్‌కు అరుదైన గౌరవం**

**జాతీయ ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థుల స్వర్ణ, రజత పతకాల పంట**





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** ప్రముఖ కుంగ్ ఫు కోచ్, నంది అవార్డు గ్రహీత మాస్టర్ అహ్మద్ ఖాన్ కు ప్రతిష్టాత్మకమైన లెజెండరీ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ లైఫ్ టైం లెగసి అవార్డు అందుకున్నారు. కలలు కనండి, కలలను సాకారం చేసుకోండి అనే స్ఫూర్తితో అహర్నిశలు కృషి చేస్తూ, కుంగ్ ఫు విద్యలో షాద్‌నగర్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అయిన మాస్టర్ అహ్మద్ ఖాన్ ఉత్తమ సేవలకు ఈ గౌరవం దక్కింది. ? దేవరకొండలోని శ్రీ సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఫస్ట్ నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2025 ప్రదర్శనలో ఈ అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హీరో రమాకాంత్ (సముద్రుడు), ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా ఫౌండర్ చైతన్య చేతుల మీదుగా మాస్టర్ అహ్మద్ ఖాన్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. **విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శన న్యూ పవర్ అకాడమీకి మెడల్స్ పంట పండింది.** ఛాంపియన్‌షిప్‌లో మాస్టర్ అహ్మద్ ఖాన్ శిక్షణ పొందిన విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. మొత్తం ఆరు స్వర్ణ పతకాలు, మూడు రజత పతకాలు సాధించి అకాడమీ కీర్తిని పెంచారు. ?స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులు అజ్మ, జునైనా, దేవాన్ష్, ప్రేమ్ కుమార్, దినేష్, శ్రీశాంత్ కాగా ?ఇషిక, మోహిత్, చరణ్ తేజ్ విద్యార్థులు రజత పతకాలు సాధించారు. ?ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. తన విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో విజయం సాధించేందుకు కష్టపడతానని పేర్కొన్నారు. అలాగే, పిల్లలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ఎంతో అవసరమని కోరారు. ?ఈ కార్యక్రమంలో మాస్టర్ బాలరాజ్, మాస్టర్ అమర్ సింగ్, మాస్టర్ కన్నాన్ గౌడ్, మాస్టర్ కేశవులు, మాస్టర్ శివకృష్ణ, కరాటే మాస్టర్ శివకృష్ణ గౌడ్, మాస్టర్ ఆలూరు రాములు, మాస్టర్ సురేష్ తదితర మార్షల్ ఆర్ట్స్ మాస్టర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూతురు వివాహానికి హాజరైన మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 10:** మహబూబాబాద్‌లోని పి ఎస్ ఆర్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కుమార్తె తేజస్విని – తేజ నాయక్ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ, కలకాలం ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యంతో, సుఖసంతోషాలతో దాంపత్య జీవితం సాఫల్యంగా సాగాలని ఆకాంక్షించారు. వేడుకలో హరి నాయక్, పెరుమాండ్ల జగన్ బాబు, ఆవుల వెంకన్న, నిధనపెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## మాజీ ఎమ్మెల్యే కుమార్తె వివాహ రిసెప్షన్‌లో బీఆర్ఎస్ నాయకుల సందడి

**నెల్లికుదురు మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి ఆశీర్వాదం**

**తేజస్వి-తేజ నాయక్ దంపతులను ఆశీర్వదించిన రాజకీయ, సామాజిక ప్రముఖులు**

**పిఎస్ఆర్ కన్వెన్షన్, మహబూబాబాద్‌లో ఘనంగా జరిగిన రిసెప్షన్ వేడుక**

**నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు, కార్యకర్తలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 10:** మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ – శ్రీమతి సీతామహాలక్ష్మి గార్ల కుమార్తె తేజస్వి – తేజ నాయక్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్, మహబూబాబాద్ లో సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించేందుకు పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. వేడుకకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షులు పరుపాటి వెంకటరెడ్డి నూతన దంపతులను ఆశీర్వదిస్తూ, "తేజస్వి–తేజ నాయక్ దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండిపోవాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ మండల మాజీ కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బత్తిని అనిల్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు బానోత్ భీముడు, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, వైస్ చైర్మన్ బానోత్ బొజ్య నాయక్, మండల మాజీ యూత్ అధ్యక్షుడు మంద అశోక్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ ఎడ్ల మహేష్, మండల యూత్ ఉపాధ్యక్షులు కారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 34 అమలు అయ్యేలా చూడాలి

**కలెక్టర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ .. వినతిపత్రం అందజేసిన ఎన్పిఆర్డి**

**దివ్యాంగులకు ప్రత్యేక శాఖ కేటాయించాలి**

**ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు**






**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చాలని, జీవో 34 అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 డిసెంబర్ 2న విడుదల చేసిన జీవో నెం.34 ప్రకారం వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ఉత్తర్వులు అమల్లోకి రాకపోవడంపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన జీవో 34ను వెంటనే అమలు చేయండి అని డిమాండ్ చేశారు. జీవో 34 ప్రకారం మహిళా, శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను తిరిగి వేరు చేసి, ప్రతి జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్ (వికలాంగుల సంక్షేమం) పదవిని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా, శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి ప్రత్యేకంగా వికలాంగుల సేవా కేంద్రాల ద్వారా కార్యక్రమాలు అమలు చేయాలని కూడా ఆ జీవోలో పేర్కొంది. అయితే మూడు సంవత్సరాలు గడిచినా జీవో అమలు కావడం లేదని, దానివల్ల జిల్లాల స్థాయిలో వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు తీవ్రంగా నష్టపోతున్నాయని వేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీవో ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా, దానిని అమలు చేయకపోవడం వికలాంగుల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. ప్రతి జిల్లాలో ప్రత్యేక శాఖ ఉంటేనే సేవలు సమర్థవంతంగా అందుతాయి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ కూడా ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ...జీవో 34 అమలుతో ప్రతి జిల్లాలో వికలాంగుల సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయి. ప్రత్యేక శాఖ ఏర్పాటుతో పించన్లు, ఉపాధి పథకాలు, పునరావాస కార్యక్రమాలు సమర్థవంతంగా సాగుతాయి. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా జీవో అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. వికలాంగుల హక్కుల చట్టం (RPwD Act 2016) ప్రకారం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక మానిటరింగ్ మెకానిజం ఉండాలి. జీవో 34 అమలవడం ఆ దిశగా ఒక ముందడుగు అవుతుంది. అందుకే ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని అమలులోకి తేవాలని తెలిపారు. ధర్నాలో వికలాంగు ల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అందెశ్రీకి కన్నీటి వీడ్కోలు



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జయ జయహే తెలంగాణ పాటతో తెలంగాణ కీర్తి ప్రపంచానికి చాటిన అందెశ్రీ గొంతు మూగబోయింది. అందెశ్రీ తుది శ్వాస విడవడం జరిగింది గణపురం మండల కేంద్రంలో వారిని గుర్తు చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మండల అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి జిల్లా జేఏసీ కో కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మోటపోతుల శంకర్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొలసాని నరసింగరావు పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్ ఎంపిటిసి అశోక్ రెడ్డి మాజీ సర్పంచ్ గంధం సుధాకర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరు ముళ్ళ ఎల్ల స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎలకపల్లి రమేష్ దూడపాక శ్రీనివాస్ కొయ్యల శంకర్ ఇంజపెల్లి రవి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కలెక్టర్ రాహుల్ శర్మ





**తొలి అక్షరం (నవంబర్ 11) భూపాలపల్లి:** జిల్లా ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా విని, సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం ప్రజావాణి కార్యక్రమానికి ఈరోజు 41 దరఖాస్తులు అందాయని తెలిపారు. ప్రజల సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఒక్కరిని కలెక్టర్ వ్యక్తిగతంగా అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. "మీ సమస్య చెప్పండి ం పరిష్కారం తప్పక చూపిస్తాం" అంటూ కలెక్టర్ ప్రజలకు ధైర్యం చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం జరిగే వరకు సంబంధిత శాఖాధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే ఫీల్డ్ స్థాయిలో పరిశీలన చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యలు ఆలస్యం కాకుండా పరిష్కారం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ రవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాంట్ ఫోర్ట్ విద్యాసంస్థల మాలికల్ ఫెస్ట్ - 2025




**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో, నవంబర్ 10 :** మాంట్ ఫోర్ట్ విద్యాసంస్థల మాలికల్ ఫెస్ట్ – 2025, నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు, ఈ నిర్వహణలో పూణే ప్రావిన్సెస్ మరియు హైదరాబాద్ ప్రావిన్సెస్ లో గల 28 స్కూల్స్ పాల్గొనగా, వివిధ విభాగాల పోటీలలో పాల్గొన్న మా మాంట్ ఫోర్ట్ హై స్కూల్, ఖమ్మం విద్యార్థినులు తమ ప్రతిభను ప్రదర్శించి, విశేష విజయాలు సాధించారు. తెలుగు వ్యాస రచన పోటీ విభాగంలో రెండవ స్థానం, వాద వివాదము మరియు చర్చ పోటీ విభాగంలో నాలుగవ స్థానం, మరియు పోస్టర్ తయారీ పోటీ విభాగంలో నాలుగవ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ ..విజేతలుగా నిలిచిన విద్యార్థినులను అభినందిస్తూ..ఈ విజయాలు మా విద్యార్థినుల కృషి మరియు ఉపాధ్యాయినుల సమర్థ మార్గదర్శక ప్రోత్సాహానికి ప్రతిఫలంగా నిలిచాయని, మా విద్యార్థినులు ప్రతిభతో పాఠశాలకు గౌరవం తెచ్చారని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

## దంతాలపల్లిలో అక్రమ పిడిఎస్ రైస్ పట్టివేత



**తొలి అక్షరం//దంతాలపల్లి నవంబర్ 10:** ఖమ్మం వరంగల్ జాతీయ రహదారిపై గల దంతాలపల్లి మండల కేంద్రంలో సోమవారం స్థానిక పోలీసులు అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ ను స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ ఖమ్మం వైపు నుంచి వరంగల్కు వెళుతున్న లారీలు ని తనిఖీ చేయగా అందులో ఉన్న 30 టన్నుల పిడిఎఫ్ రైసును స్వాధీనం చేసుకుని డ్రైవర్తోపాటు క్లీనర్ పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు నమోదైన వారిలో డ్రైవర్ పురారు లో ఉన్నట్లు ఎస్సై రాజు తెలిపారు కాగా పట్టుబడ్డ లారీని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసిన బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై రాజు పేర్కొన్నారు.


## ఎనిమిది ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన పోలీసులు




**తొలి అక్షరం/దంతాలపల్లి నవంబర్ 10 :** మండలంలోని రేపుని గ్రామంలో సోమవారం స్థానిక పోలీసులు ఎనిమిది అక్రమ ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు ఎస్సై మాట్లాడుతూ పాలేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా చేయడంతో డాక్టర్లను సీజ్ చేశామన్నారు వాల్టా చట్టాన్ని అతిక్రమిస్తే ఎట్టి వారి పైన నైనా చర్యలు తప్పదని ఆయన హెచ్చరించారు

## మూగబోయిన జయ జయహే తెలంగాణ...!

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** మూగబోయిన జయ జయహే తెలంగాణ...!బడులే ఎరుగని జ్ఞానం తన జ్ఞానంతో ప్రపంచానికి పాటలు పరిచయం చేసిన గొప్ప రచయిత అందేశ్రీ.వారు ఇక లేరు అనే మాట వినడం యావత్ తెలంగాణ దిగ్భ్రాంతికి లోనయింది. ఆయన అందించిన గేయం "జయ జయహే తెలంగాణ" ఎదరికో స్ఫూర్తిదాయకం. అందేశ్రీ లేరనే విషయం జీర్ణించుకోలేకపోతున్నాము. అశ్రునయనాలతో మీ సహచర తెలంగాణ ఉద్యమనాయకులు దామరోజు వీరాచారి.




## అభినవ కాళిదాసు అందె శ్రీ అన్నకు అశ్రు తర్పణం అక్షర నీరాజణ



**తొలి అక్షరం/ఇనుగుర్తి నవంబర్ 10:** బడిలో నేర్వని చదువువాక్కులమ్మ "గుడి"నిబతుకు "మడి" చేసుకున్నఅందె శ్రీ అన్నకు అక్షర నివాళి.మీతో గడిపిన కొద్ది "కాల"మేమా "బుద్ధి"ని మార్చినఅందె శ్రీ అన్నకు కన్నీటి అంజలి రాజన్నా ! అంటూ అనురాగంతో అక్కున చేర్చుకున్న వెన్నంటి నీ మనసునే, నెన్నడు మరువ లేను. "వాడుక" భాషతో నాకు "వేడుక" చేసినవన్న నీ అభినందననే, నెన్నడు మరువలేను. వాద, వివాదాలకు వెరువక ముక్కుసూటి, ముక్కంటి మాటల తూటాలంటు నీవు చేసిన హెచ్చరికనే నెన్నడు మరువలేను. ఇన్ని దశాబ్దాలు ఏడ దాగినవంటూ ఉత్సాహపరిచే నీ వాత్సల్య పలకరింపునే నెన్నడు మరువలేను.అమ్మకాని కొకరు నమ్మకాని కొకరంటూ అమ్ముడుపోని మీ "స్థితప్రజ్ఞ"మనే నెన్నడు మరువలేను. మరువానని నిన్ను తిరిగిరాని లోకాలకు తీసుకెల్లిన ఆ దేవున్ని నిందించకుండా ఉండలేను. అందె శ్రీ అన్నకు ఆత్మశాంతి చేకూరాలని, సద్గతి ప్రాప్తించాలని ప్రార్థన.

– మీ ..... రాజి రెడ్డి శీలం ఇనుగుర్తి ...

## అందేశ్రీ మరణవార్త దిగ్భ్రాంతి గురిచేసింది ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" సృష్టికర్త, ప్రముఖ కవి మరియు రచయిత అందేశ్రీ మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించిన ఆయన గీతాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని,అయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

## అందేశ్రీకి ఘన నివాళి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ తెలంగాణ వాగ్గేయ కారుడు లోక కవిగా పేరుగాంచిన కవి రచయిత అందె శ్రీ చిత్ర పటానికి ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సామాజిక ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల ఆకలి పేగుల బాధలు,ఉద్యమ భావాలను తన పాటల, రచనల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి తెలంగాణ లో ప్రతి హృదయాన్ని ఉద్యమం వైపు నడిపించిన అందేశ్రీ మరణం జీర్ణించుకోలేక పోతున్నామని ఆయన మరణం తెలంగాణ సాహితి లోకానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సామాజిక ఉద్యమ నాయకులు ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు ఎలిమినేటి నగేష్,చామపురం వెంకన్న మాల, గంధమల్ల ముత్తయ్య మాదిగ,సామ బుచ్చిరెడ్డి,సుంచు భాస్కర్ మాదిగ,యేశబోయిన నర్సింహ్మా యాదవ్,పాల్గొన్నారు.

## పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధులు నుండి మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం అన్న ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో ఒక లక్ష డెబ్బై ఎనిమిది వెయ్యిల ఐయిదు వందల రూపాయలు (1,78,500/-)మంజూరు అయిన చెక్కులు పంపిణీ చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ (పల్ల).లబ్ధిదారులు:-(1) ఎనుగు సందీప్ రెడ్డి 55000/- (2) గొర్ల నరసింహా 36500/- (3) బజ్జూరి బుచ్చయ్య 25000/- (4) మెండే సత్తయ్య 25000/- (5) బల్గురి మల్లమ్మ 37000/- వీరికి అందచేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచకొండ అనంత చారి, బత్తుల మల్లేశ్ గౌడ్, దాసరి మల్లేశ్,అంబటి గణేష్, దిండు శ్రావణ్,దొ%శీ%తరబోయిన గణేష్,దేవేందర్,నీల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పరిపాలనలో సమగ్ర అవగాహన అవసరం: కలెక్టర్ రాహుల్ శర్మ






**తొలి అక్షరం /(నవంబర్11) భూపాలపల్లి:** జిల్లా స్థాయి పరిపాలనలో మాత్రమే కాకుండా గ్రామ స్థాయిలో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులకు సూచించారు.సోమవారం భూపాలపల్లి ఐడిఓసి కార్యాలయంలో విద్యా, వైద్య, వ్యవసాయ, మహిళా %-% శిశు సంక్షేమ, వయోవృద్ధుల సంక్షేమ, డీఆర్డీఓ, ప్రణాళిక శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులపై ప్రత్యక్ష అనుభవం సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులకు అత్యవసరమని చెప్పారు. ఫీల్డ్ లెవల్ సిబ్బందితో సమన్వయం పెంచుతూ గ్రామ ప్రజలతో నేరుగా ఇంటరాక్షన్ జరపాలని సూచించారు.సేవలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజా సమస్యల గుర్తింపు, తక్షణ పరిష్కారంపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదే విధంగా, పలిమెల, మహా ముత్తారం మండలాల్లోని మహిళా సంఘాలు, రైతులు, యువతతో ప్రత్యక్షంగా చర్చలు జరపాలని సూచించారు.పలిమెల, మహా ముత్తారం మండలాలను నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించిందని, ఐదు ప్రధాన రంగాలకు సంబంధించిన 49 ఇండికేటర్లు,81పారామీటర్లు గా నిర్దేశించినట్లు వివరించారు.జిల్లా భౌగోళిక పరిసరాల్లో సుమారు 76 శాతం అడవులు విస్తరించి ఉన్నాయని పేర్కొన్నారు.పర్యటనలో పాల్గొననున్న 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు రెండు బృందాలుగా విభజించి, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పలిమెల, మహా ముత్తారం మండలాల్లో పర్యటించనున్నారని తెలిపారు.ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటిని కార్యాచరణలోకి తీసుకువెళ్లేలా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేయాలని సూచించారు.అధికారుల పర్యటనకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. సివిల్ సర్వీసెస్ అధికారులు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వైద్యాధికారి డా. మధుసూదన్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి బాబూరావు, డీఆర్డీఓ బాలకృష్ణ, సీపీఓ బాబూరావు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి పాల్గొన్నారు.

## మయమైన కవి గాయకుడు అందేశ్రీకి అశ్రునివాళులు

**ఆత్మకూరు(ఎం)మండల జాతీయ మానవ హక్కుల కమిటీ చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** మాయమైపోతున్నడమ్మ మనిషన్నవాడు అని మనసుల్ని తాకిన గొప్ప కవి గాయకుడు అందెశ్రీ,వారు రచించిన"జయ జయహే తెలంగాణ"అధికారిక గీతాన్ని తెలంగాణ ఉన్నన్నాళ్లు పాడుకుంటూ ఉంటుంది.ఆయన స్ఫూర్తిని గుర్తుచేసుకుంటుంది. అందెశ్రీ తిరిగిరాని లోకాలకు పయనమై వెళ్లిపోయారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.నేటి సమాజం ఆయన ఆలోచనలను,స్ఫూర్తిని ఆలంబనగా తీసుకుని ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన జాతీయ మానవ హక్కుల కమిటీ మండల చైర్మన్ నోముల రవిందర్ రెడ్డి ఆత్మకూరు(ఎం)మండలం.

## కొలనుపాకలో ఒకటో వార్డులో నెల రోజులుగా నీళ్లు రాక రోడ్డుపై బైఠాయించిన మహిళలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఒకటవ వార్డు బస్టాండ్ వెనుక జంగాల కాలనీలో గల బోర్ వాటర్ వార్డు ప్రజలకు వాటర్ సప్లై రాక నెల రోజులు అవుతున్న పట్టించుకునే నాథుడే లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తీరా గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ విషయాన్ని తెలుపగా వారు చెక్ చేయగా పైప్ లైన్ పాడైపోయిందని వారు తెలిపారు. 120 మీటర్ల పైప్ లైన్ దానికి కావాలని గ్రామపంచాయతీలో నిధులు లేక పైపు వేయలేక పోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డు మహిళ ఎల్లమ్మ మాట్లాడుతూ నెల రోజులుగా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.స్పందించి మాకు నీళ్లు ఇప్పించగలరని వారు మీడియా ముఖంగా కోరారు.ఈ వార్డు ప్రజల సమస్యలను తీర్చే ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మా సమస్యను పరిష్కారం చేయాలని వార్డు ప్రజలు కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, బాలమణి, సత్తెమ్మ, లచ్చమ్మ, రమ్య, మంజుల, మంగమ్మ, రజిత, అనిత,చెండెమ్మ, విజయలక్ష్మి, రాజిరెడ్డి, చంద్రమౌళి గౌడ్, నరసయ్య, కిష్టయ్య, విశ్వనాథం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ అకాల మరణంపై మల్లాపురం బీఆర్ఎస్ నాయకులు సంతాపం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** తెలంగాణ రాష్ట్ర గీతం"జయ జయహే తెలంగాణ"రచయిత, ప్రముఖ కవి డాక్టర్ అందెశ్రీ అకాల మరణం పట్ల మల్లాపురం బీఆర్ఎస్ పార్టీ నాయకులు గౌడ శ్రీశైలం,కారింగుల కిష్టయ్య, పల్లెపాటి మాధవులు,పిట్టల రాజు,శిఖ నరసింహులు,మోటే రమేష్,ఓగ్గు బిక్షపతి,శీక శ్రీనివాస్, దుద్దులు శ్రీశైలం,కర్రె చంద్రశేఖర్, మందకృష్ణ,ఇండ్ల ప్రసాద్,ఒగ్గు మల్లేష్,ఎండి ఇమామ్,గుజ్జ కనకరాజు,పిట్టల ఆంజనేయులు,మోటే శేఖర్, ఓరిగంటి శ్రీధర్,బరిగే రాజు, దుద్దులు సిద్దులు,పుచ్చుల నర్సింహులు,దాసరి శ్రీకాంత్,గోపి విజయ్,దాసరి మల్లేష్,గోపి వంశీ,కర్రే లింగం,కర్రె మధు,దినేష్ రెడ్డి,ప్రశాంత్ రాంబాబు శివ ప్రసాద్ తదితరులు,తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.డాక్టర్ అందెశ్రీ మరణంతో తెలంగాణ సాహిత్యరంగానికి,రాష్ట్రానికి తీరని లోటు ఏర్పడిందని కర్రె చంద్రశేఖర్ తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచనలు,పాటలు ప్రజలకు అపారమైన ప్రేరణగా నిలిచి కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు."జయ జయహే తెలంగాణ" గీతం రూపుదిద్దుకునే సమయంలో అందెశ్రీతో తనకు ఏర్పడిన అనుబంధాన్ని స్మరించుకున్న కర్రె చంద్రశేఖర్, ఉద్యమ కాలంలో అనేక సమావేశాల్లో కలిసి పాల్గొని ప్రజల్లో స్ఫూర్తి నింపిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఆయనతో తనకున్న వ్యక్తిగత సన్నిహిత సంబంధాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు."అందె శ్రీ రచనలు శాశ్వతంగా చిరస్మరణీయంగా నిలిచిపోతాయి" అని మల్లాపురం బీ ఆర్ ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ పక్షాన, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చర్యలు పూర్తి: కలెక్టర్ రాహుల్ శర్మ






**తొలి అక్షరం(నవంబర్11) భూపాలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ౦జిల్లాలో మొత్తం 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.పత్తి కొనుగోళ్ల కోసం 4 సీసీఐ కేంద్రాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మరొక కేంద్రం ఏర్పాటు ప్రక్రియలో ఉందని వివరించారు.మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల్లో వరి కోతలు ప్రారంభమయ్యాయని, ఈ వారంలో మిగిలిన మండలాల్లో కూడా వరి కోతలు పూర్తిగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉందని కలెక్టర్ చెప్పారు."ప్రతి రైతు పంటను సకాలంలో కొనుగోలు చేసి,చెల్లింపులు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం" అని కలెక్టర్ పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో తడిసిన పంటల విషయంలో కూడా రైతులకు తగిన సౌకర్యంగా కొనుగోలు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.రైతు సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలు మిల్లులకు దగ్గరగా మ్యాపింగ్ చేయడం, తక్షణ ట్యాబ్ ఎంట్రీలు, 48 గంటల్లో రైతు ఖాతాలో చెల్లింపులు పూర్తి చేసే విధంగా జిల్లా స్థాయిలో పర్యవేక్షణ బృందాలు ఏర్పాటయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాల్య నాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, రవాణాశాఖ అధికారి సంధాని తదితరులు పాల్గొన్నారు.

## అందేశ్రీ మృతి సమాజానికి తీరని లోటు

**ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** తెలంగాణ ప్రజా కవి,ప్రముఖ రచయిత,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారధి అందెశ్రీ గత కొంతకాలంగా అస్వస్థతకు గురై సోమవారం రోజు ఉదయం గుండెపోటుతో కుప్పకూలి మరణించడం జరిగింది.మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన పాటను, ఆటను తెలంగాణ వ్యాప్తంగా ప్రదర్శిస్తూ ఉద్యమాన్ని ఉద్రూ తొలగించిన ప్రజా ఉద్యమ కళాకారుడు,సామాజిక ఉద్యమకారుడు అందెశ్రీ. అనేక గొప్ప గొప్ప కళా గానాలతో జాతిని జాగృతం చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటుగా భావిస్తున్నాం. సమాజంలో అసమానతలు, పాలకవర్గాల దోపిడీ విధానాలు కళలు, కళాకారులు దోపిడీ పాలకుల తొత్తులుగా మారుతున్న క్రమంలో కళలు ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం, సామాజిక మార్పు కోసం ప్రతిబింబించాలని కోరుకున్నాడు. జయ జయహే తెలంగాణ గీతాన్ని ఈ తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు చిరస్థాయిగా నిలిచిపోయే అంతటి గొప్ప రచనలు అందించిన రచయిత అందెశ్రీ. మనుషులలో మానవత్వం మంట కలిసి పోయే విధానాలు రచన రూపంలో చాటిచెప్పిన మహా రచయిత, కవి, కళాకారుడు, గాయకుడు అందెశ్రీ మరణం సాహితీ లోకానికి, సమాజానికి తీరని లోటు. అందెశ్రీకి జోహార్లు అర్పిస్తూ,వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తున్నామని ప్రగతి శీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం సోమవారం రోజున మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన 7 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.3,90,500 చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో(లక్కారం)అందజేశారు.ఈ పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,పాక చిరంజీవి,ఎస్.కె జానీ బాబు, వర్కల కుమార్,మాదాన్ని గోపాల్, తూర్పునూరి రవి గౌడ్,పస్తం గంగారాములు,పెద్దగొని రమేష్ గౌడ్,మలిగ మల్లేష్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీకి ఘన నివాళులర్పించిన టీజేయు జిల్లా కమిటీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,నవంబరు 10:** తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత ప్రముఖ కవిగా పేరుగాంచిన రచయిత అందే శ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటన్నారు . సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ. ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ ఆయన రాసిన కవితలు, పాటలు తెలంగాణ భాష, సంస్కృతులకు అద్దం పట్టాయి. నిత్య జీవితంలోని కష్టాలను, ప్రకృతి అందాలు, మానవ సంబంధాలను ఆయన కవిత్వం కళ్ళకు కట్టినట్లు చూపింది."జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" పాట తెలంగాణ ప్రజల గుండె చప్పుడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర చిరస్మరణీయము. ఆయన మరణం తీరని లోటు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడినీ కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి పసియుద్దీన్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జి వెంకన్న ,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మరియు పాండు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు

**• ఎన్ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10:** తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' అనే గీతాన్ని ఆయన రచించి చిరస్థాయిలో నిలిచిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన రచించిన అనేకమైన గేయాలు రాష్ట్ర ప్రజలు, యువతను ఊరుతలూగించాయి.ప్రముఖంగా జనజాతరలో మనగీతం జయకేతనమై ఎగురాలి' అంటూ అందెశ్రీ రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజలను మేల్కొలిపి ఉద్యమం వైపు నడిపించింది. రచనల రూపంలో రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది.తమ చిన్నకూతురు హర్షిత నిశ్చితార్థం మే నెలలో జరిగింది.ఈ వేడుకలో ఆయన పాల్గొని తమతో రెండు గంటలపాటు గడిపాడు. గత 7వ తేదీన జరిగిన చిన్న కూతురు వివాహా వేడుకలో పాల్గొని పెళ్లి మండపంలో గంట సేపు నిలబడి, మా కూతురు,అల్లుడిని ఆశీర్వదించాడు.తనను సైతం తమ్ముడు అని సంబోదించడం చాలా సంతోషంగా ఉన్నా, ఆయన ఇంత తొందరగా తుదిశ్వాశ విడిచాడని తెలిసి, మనస్సుకు బాదగా ఉంది.వారి ఆత్మకు శాంతి చేకూరాలి.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా నిలువాలి అని ఎన్ డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.

# సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ

**• కేశంపేట మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయ హే తెలంగాణ" రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం అని కిషంపేట మండలం మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అద్దె శ్రీ ఆకస్మిక మృతి పట్ల ఆమె స్పందిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా "జయ జయ హే తెలంగాణ" ప్రకటించిన రోజున అందెశ్రీ కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్విగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదీ. అందెశ్రీ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినిల జయ కేతనం

**• టీ జీ ఆర్ ఎస్ నెక్కొండ ప్రిన్సిపల్ జి, శ్రీదేవి.**




**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు జాతీయ స్థాయి కరాటే పోటీల్లో 2025 వరల్డ్ షొనాకోసి చోటా ఖాన్ కరాటే వరంగల్ లో పాల్గొని గోల్డ్ మెడల్,బ్రాంచ్ మెడల్,సిల్వర్ మెడల్స్ సాధించినందుకు గాను సంతోషించడం జరిగింది. అందులో జి, రాజేశ్వరి గోల్డ్ మెడల్ స్పారింగ్ లో– సిల్వర్ మెడల్. యు, శ్రీజ సిల్వర్ మెడల్, కె,నేహా బ్రోంజ్ మెడల్, కె, వైష్ణవి బ్రాంజ్ మెడల్ స్పారింగ్ లో శ్రీలక్ష్మి సిల్వర్ మెడల్ స్పారింగ్ ఇంతటి చక్కటి అద్భుతమైన ప్రతిభను జాతీయ స్థాయిలో కనపరిచి మన పాఠశాలకు జాతీయ స్థాయిలో పేరు నిలబెట్టిన విద్యార్థినులకు టీజీఆర్ఎస్ మరియు జూనియర్ కళాశాల గర్ల్స్ నెక్కొండ ప్రిన్సిపల్ జి,శ్రీదేవి మరియు కరాటే కోచ్ రాజు తోపనపల్లి పీఈటి కమల కుమారి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయురాల్ల ను,విద్యార్థిని లకు అభినందనలు తెలియజేయడం జరిగింది.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**• గుండాల మండల ఎస్సై ఏం తేజం రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, నవంబరు 10 :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సోమవారం రోజున సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుండాల మండల ఎస్సై ఏం తేజం రెడ్డి సూచించారు. ఫోన్ కాల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఇంట రాక్షన్‌తోనే సైబర్ కేటుగాళ్లు నేరాలు చేస్తున్నారని తెలిపారు. పాత నేరస్థుల మాదిరిగానే కొత్త నేరస్థులు కూడా డేటాను సులభంగా సేకరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరు ధనవంతులు ఏ లొకేషన్‌లో ఎవరూ ఉంటారు.వయస్సు, లింగం వంటి వివరాలు అన్నీ తెలుసుకొని వారినే లక్ష్యంగా సైబర్ మోసగాళ్లు ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు.ఇది సాధారణ సమస్య కాదని ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారిందని పేర్కొన్నారు గుండాల మండల ఎస్సై ఏం తేజం రెడ్డి.ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడారు.దీనిని ఒక 'మూవ్‌మెంట్'గా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఇంట్లో ఉన్న మహిళలు,వృద్ధులు,గృహిణులు సైబర్ కేటుగాళ్లకు ప్రధానంగా లక్ష్యంగా మారుతున్నారని చెప్పుకొచ్చారు. మహిళలు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు ఫోన్లు చేసి భయపెట్టి మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అత్యంత మెలకువగా ఉండాల్సిన సమయం ఇదని తెలిపారు. యువకులు, రిటైర్డ్ వ్యక్తులు, ప్రముఖులు అందరూ కూడా ఈ అవేర్‌నెస్‌లో భాగం కావాలని మార్గనిర్దేశం చేశారు ఎస్సై ఏం తేజం రెడ్డి.సైబర్ అవేర్‌నెస్ గురించి ఒకరు పదిమందికి, పది మంది ఇరవై మందికి చెబితే ఇది పెద్ద మాస్ మూవ్‌మెంట్ అవుతుందని ఉద్ఘాటించారు. సైబర్ నేరగాళ్లకు అత్యంత అడ్డంకి ప్రజల అవగాహనేనని తెలిపారు.సైబర్ అవేర్‌నెస్ ఉన్నప్పటికీ, ఇంకా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు.గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సైబర్ బాధితులు తగ్గేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో 24 గంటలు 'సైబర్ పెట్రోలింగ్' ద్వారా పనిచేస్తోందని వివరించారు. మోసాల అవకాశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. నేరస్థులు ఎప్పుడూ పోలీసుల కంటే ఒక అడుగు ముందుండేందుకు ప్రయత్నిస్తారని అన్నారు. అందుకే ప్రజల్లో సైబర్ అవేర్‌నెస్ అవగాహన మరింత అవసరమని వివరించారు.

# నేలకొరిగిన సాహితీ శిఖరం

**• ఘనంగా నివాళులర్పించిన షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా నియోజకవర్గం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ గారి మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేశారు.తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల టీజేఏసీ చైర్మన్ ఎం. జనార్దన్ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ.కరుణాకర్,గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా టీపీఎఫ్ అధ్యక్షులు అర్జునప్ప, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రవీంద్రనాథ్,జె వి వి మందారం నరసింహులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ,జేఏసీ సభ్యులు రాము గోర్ల సంతాపం వ్యక్తం చేశారు.

# సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన అందెశ్రీ రచన విధానం అద్వితీయం

**మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి**

**అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** కవి అందెశ్రీ తన సాహితీ సౌందర్యంతో తన రచనలను మిళితం చేసిన విధానం అద్వితీయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు.ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటని చెప్పుకొచ్చారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. అందెశ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటనీ ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయనీ పేర్కొన్నారు. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు , ఆకాంక్షలకు , అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచాయన్నారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకు రూపం ఇచ్చే శక్తి ఉన్నాయన్నారు. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం అని వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తన సంతాప సందేశాన్ని మీడియాకు విడుదల చేశారు.

# జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శిగా పరికి మధుకర్ ఎన్నిక



**తొలి అక్షరం/చెన్నారావుపేట నవంబర్ 10:** చెన్నారావుపేట వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రం నుండి గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం( జిఎంపిఎస్ ) వరంగల్ జిల్లా కార్యదర్శిగా పరికి మధుకర్ మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రకటించారు. వరంగల్ జిల్లా నర్సంపేట పద్మశాలి ఫంక్షన్ లో జరిగిన జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడో మహాసభలో చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పరికి మధుకర్ నిరంతరం గొల్లకురుమల, గొర్రెల కాపరుల సమస్యలపై స్పందిస్తూ, అధికారుల దృష్టికి, సమస్యలు పరిష్కరించాలని,ఆందోళన పోరాటాలను దృష్టిలో ఉంచుకొని మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని ఉడుత రవీందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా పరికి మధుకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కమిటీ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు, జిల్లా కార్యదర్శిగా బలపరిచిన రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ కి,రాష్ట్ర నాయకత్వానికి, నాకు అండగా నిలిచిన కుల బాంధవులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు, రానున్న రోజుల్లో గొల్లకురుమల,గొర్రెల కాపరుల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంకై పోరాడుతానని ఆయన అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**- రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని గొట్లకొండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,ఈ కార్యక్రమంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చిన్న కేశవులు, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, కును సోత్ నైజాం, శంకర్ నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు రామారపు రాము, వడ్డే సంతోష్, లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# అందేశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటు

**- కంసాన్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** ప్రముఖ కవి, సాహితీ వేత్త, తెలంగాణ కు రాష్ట్ర గీతాన్ని అందించిన అందెశ్రీ మరణం తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందని షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఆయన మరణం సాహితి లోకానికి తీరని లోటన్నారు. మాయమైపోతున్నాడమ్మా మనీషన్నవాడు అనే పాట తో పాటు జయహెూ తెలంగాణ పాటతో పాటు ఎన్నో ఉద్యమ గీతాలు రచించిన ప్రజాకవి అందెశ్రీ మరణం యావత్ తెలంగాణ కు తీరని లోటని అన్నారు. వారి ఆత్మ కు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను

# పెళ్లిరోజు శుభాకాంక్షలు సాయినాథ్ రెడ్డి దంపతులకు



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** ఒక్కటైన రెండు మనసులకు మూడు ముళ్ల బంధం వేసి నాలుగు దిక్కులు మీ తోడై నడవగా పంచ భూతాలు పల్లకి కాగా ఆరు జన్మలకు తోడుంటావంటు ఎడడుగులు వేయగా అష్ట దిక్పాలకులు ఆశీర్వందించగా నవ గ్రహాలు నేలపై ఉన్న ఈ పచ్చని పెళ్లి పందిరి సాక్షిగా, పది కాలాల పాటు కలిసి ఉండాలి మీరు పదిమంది మెచ్చుకునేలా ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరు కుంటూ పెళ్లిరోజు శుభాకాంక్షలు ఆర్ టీవీ జర్నలిస్ట్ సాయినాథ్ రెడ్డి దంపతులకు మరోసారి ఎన్ని సంవత్సరాలు గడిచినా చెదరని మీ అనుబంధం ఇలాగే ఉండాలని కోరుకుంటూ మీ దంపతులకు హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు.

# కవి రచయిత అందెశ్రీ మరణం ఎంతో బాధాకరం

**- హర్మల్ రవిప్రకాష్ కవి రచయిత తెలంగాణ రత్న అవార్డు గ్రహీత**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం అని మనందరికీ ఆ పాటను పరిచయం చేసిన గొప్ప రచయిత మంచి మనసున్న అటువంటి వ్యక్తి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను నిర్వహించిన కవి రచయిత అందెశ్రీ మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ నిజంగా కవితా లోకానికి ఒక మంచి కవి అయినటువంటి ధ్రువతాలు కోల్పోవడం జరిగింది.మాకందరికీ చాలా బాధాకరమైనటువంటి మహర్షి అందెశ్రీ మీకు శతకోటి జోహార్లు హర్మల్ రవిప్రకాష్ కవి రచయిత తెలంగాణ రత్న అవార్డు గ్రహీత వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు అశోక్ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సదానందం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెర బోయిన రమేష్,మైనార్టీ మండల కాంగ్రెస్ నాయకులు ఎండీ అన్వర్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రామారపు రాము, బట్టు రాములు,బట్టు వెంకటేష్,వడ్డే సంతోష్,లైసెట్టి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లాభకరం

### - రైతులకు రాయితీ నిదులు 370 లక్షలు నేరుగా రైతుల ఖాతాలో జమ



**తొలి అక్షరం/మహబూబాబాద్, బ్యూరో నవంబర్.10:** ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభకరమని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జీలుగు మరియన్న తెలిపారు. వ్యవసాయ అనుబంద శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఉద్యాన సంచాలకులు యాస్మిన్ బాషా, జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ వారి ద్వారా ఆయిల్ పామ్ రైతుల అభ్యున్నతికి ఆయిల్ పామ్ సాగుకు , సమగ్ర ఉద్యాన మిషన్ మల్బరీ పథకంకు సంబందించి రాయితీ నిధులు రైతుల బ్యాంకు ఖాతాలలో నేరుగా జిల్లా ఖజానా శాఖ ద్వారా రూ.370 లక్షల రూపాయలు నిధులు 2458 రైతులకు జమ అయినవని జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమ అధికారి, జినుగు మరియన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు మల్బరీ సాగు చేస్తూ ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయం పొందాలని పేరు పేరున జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రత్యామ్నాయ పంటలు మార్కెట్ డిమాండ్ ను పంటలు సాగు చేసి అధిక దిగుబడులు ఆదాయం పొందాలని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ మృతి

### తెలంగాణకు తీరని లోటు: శెట్టిపల్లి వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/ఏన్కూర్ 10 నవంబర్:** జయ జయహే తెలంగాణ గేయ రచయిత,అభ్యుదయ వాది,తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ ఆకస్మిక మృతితో తెలంగాణ రాష్ట్రం ప్రజా కళాకారున్ని కోల్పోయిందని ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటని మండల సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.ప్రముఖ కవి,గాయకుడు అయిన అందెశ్రీ తన గేయాలతో తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్య పరచిన వ్యక్తి అని అన్నారు.ప్రత్యేక రాష్ట్రం ఉద్యమ సమయంలో అనేక గేయాలతో కోట్లాది తెలంగాణ ప్రజలకు ఉద్యమ స్ఫూర్తిని తెలియజేసిన మహోన్నత వ్యక్తి అందెశ్రీ అని,ఆయన రాసిన జయ జయ హే తెలంగాణ గేయం,తెలంగాణ రాష్ట్ర గేయంగా ఉందని అన్నారు.ప్రభుత్వం ఆయన ఉద్యమ స్ఫూర్తికి ప్రోత్సాహకంగా నంది పురస్కారంతో సత్కరించిందన్నారు. అందెశ్రీ మృతి పట్ల వారికుటుంబ సభ్యులకు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# చరిత్ర సృష్టించిన ఆత్మీయ కలయిక!

**మాజీ ఎమ్మెల్యే కూతురు వివాహానికి హాజరైన ఎంపీ బలరాం నాయక్!**

**వైరం కాదు, బంధమే ముఖ్యం!ు రాజకీయ కంచెలు కూల్చిన 'మనుషుల బంధం' మహాద్భుతం!**

**మన తొలి అక్షరం - ప్రత్యేక కథనం**

**విభేదాల మాటున దాగిన స్నేహం: శంకర్ నాయక్ ఇంట, ప్రత్యర్థి బలరాం నాయక్ ఆశీర్వాదం**

**మేమంతా ఒకటే!" నేతల చిరునవ్వులో ప్రజలకు దొరికిన అపురూప సందేశం**

**ఓటములు, గెలుపులు తాత్కాలికంబీ మనిషిత్వం శాశ్వతంు వేదికపై ప్రతిధ్వనించిన ధర్మ సందేశం**

**మహబూబాబాద్ గడ్డపై ప్రేమను పంచిన హైదరాబాద్ వేదిక!**



**తొలి అక్షరం//రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 10:** సాధారణంగా, రాజకీయ నాయకులంటే వేదికలపై నిప్పులు చెరుగుతున్న దృశ్యాలే మన కళ్లకు తెలుసు. అయితే, శనివారం హైదరాబాద్‌లో జరిగిన శుభకార్యం ఆ రాజకీయ గోడలను ఒక్కసారిగా కూల్చేసింది. వేల ఓట్ల తేడాలు, పార్టీల సిద్ధాంతాలూ సైతం మనిషిత్వానికి ఎదురు నిలబడలేవని నిరూపితమైంది.మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ కూతురు వివాహ వేడుకకు, ప్రత్యర్థి పార్టీకి చెందిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఇద్దరు కీలక నేతలు... ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకుని, పక్కపక్కనే కూర్చుని నవ్వులు పంచుకున్న దృశ్యం అక్కడ ఉన్నవారి గుండెలపై చెరగని ముద్ర వేసింది.రాజకీయం అనేది కేవలం ఒక పని, కానీ స్నేహం అనేది జీవితం అని ఈ నేతలు తమ చర్య ద్వారా నిరూపించారు. వారి చిరునవ్వులో 'మీరు వేరైనా, మేమంతా ఒకటే!' అన్న శక్తివంతమైన సందేశం స్పష్టంగా వినిపించింది. **వైరం కాదు... మార్పు కావాలి!** ఈ అరుదైన, ఆత్మీయ కలయిక... కేవలం ఇద్దరు నేతల వ్యక్తిగత బంధం మాత్రమే కాదు, తెలుగు రాజకీయ చరిత్రలో ఒక స్ఫూర్తిదాయక ఘట్టం. 'వాళ్లకి లేని కక్షలు, విభేదాలు మనకెందుకు?' అన్న నిశ్శబ్ద ప్రశ్న, ప్రతి పౌరుడి మనసును కదిలించింది.గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు, రాజకీయ విభేదాలు వ్యక్తిగత కక్షలుగా మారి రక్త సంబంధాలను కూడా దూరం చేస్తున్న నేటి సమాజంలో... ఈ పెద్ద నాయకులు ప్రదర్శించిన ఉదారత ఒక మహాద్భుతం. గెలుపు, ఓటములను పక్కన పెట్టి, శుభకార్యానికి హాజరై ఆశీర్వదించిన బలరాం నాయక్ సంస్కారం, దాన్ని మనస్ఫూర్తిగా ఆహ్వానించిన శంకర్ నాయక్ ఔదార్యం... మహబూబాబాద్ గడ్డకు ఒక కొత్త ప్రేమ సందేశాన్ని పంపాయి.ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వేళ, మన తొలి అక్షరం పత్రిక ప్రజలకు గట్టిగా చెబుతోంది:రాజకీయాలు ఒక యుద్ధమైతే, మానవత్వం దానికి ఈ నేతలు చూపిన ఐక్యత మనందరికీ ఆదర్శం కావాలి."

# ఇందిరమ్మ ఇంటిలో పచ్చగా పది కాలాలపాటు చల్లగా జీవించండి

**పేదల కళ్లలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**అంగరంగ వైభవంగా షాద్ నగర్ రాంనగర్ కాలనిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం**

**ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**లబ్దిదారులకు గృహప్రవేశం సందర్భంగా సంప్రదాయపరంగా బట్టలు పెట్టిన ఎమ్మెల్యే**






**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్10:** పేదల కళ్ళలో సొంత ఇంటి కల నెరవేరిన ఆనందాన్ని చూస్తుంటే ఎంతో ముచ్చట వేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వ విజయంగా భావిస్తున్నామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ 4వ వార్డులోని రాంనగర్ కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర స్థానిక నాయకులు ఆయన వెంట హాజరయ్యారు. డి.రమణ దేవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పట్టణ నాయకులతో కలిసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రిబ్బన్ కట్ చేసి లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలు సంప్రదాయపద్ధంగా పెట్టారు. స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలోని షాద్ నగర్. మున్సిపాలిటీ 4వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో చేసిన పులిహోరను ఎమ్మెల్యే ఆరగించారు. పచ్చగా పది కాలాలపాటు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మార్కట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నాయకులు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,రవి కుమార్ ముదిరాజ్, శ్రీను నాయక్, బలరాజ్ గౌడ్,మాధవలు యాదవ్, మురళీమోహన్ (అప్పి), శేఖర్ గౌడ్,రమేష్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, మహేందర్, దిలీప్, సందీప్ గౌడ్, సున్నం రాజు, ముబారక్ అలీ ఖాన్, షఫీయోద్దిన్, గోదా మాధవులు తదితరులు పాల్గొన్నారు

## అందెశ్రీ మృతి పట్ల నెక్కొండలో నివాళు లర్పించిన వరంగల్ జిల్లా (లైవ్ )అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్








**తొలి అక్షరం/నెక్కొండ నవంబర్ 10:** తెలంగాణ ఆత్మను ప్రతిబింబించిన "జయ జయహే తెలంగాణ" గీత రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ మృతి పట్ల వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో రాజకీయ, సాహితీ వర్గాలు, అభ్యుదయవాదులు సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా లంబడ ఐక్యవేదిక వేదిక జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ నెక్కొండ మండల కేంద్రంలో అందెశ్రీ కి నివాళులర్పించడం జరిగింది.కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ,భాజపా, సిపిఐ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "తెలంగాణ ప్రజల స్వరంగా నిలిచిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచారు. ఆయన రాసిన ప్రతి పద్యం తెలంగాణ మనసును తాకింది. ప్రజా కవిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు" అని పేర్కొన్నారు.స్థానిక నాయకులు కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కీ అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, భారత రాష్ట్ర సమితి నాయకులు ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ మారం రాము , గుంటుకా సోమయ్య, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయిని అశోక్, అంబాల రాంగోపాల్, మాజీ ఎంపీపీ ఘటిక అజయ్ కుమార్ ,సిపిఐ నాయకుడు చెన్నకేశవులు, తదితరులు పాల్గొన్నారు.నెక్కొండలోని ప్రజా వేదికల వద్ద కూడా కవులు, విద్యార్థులు, పౌరసంఘాలు దీప ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి అందెశ్రీ ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

## రైతులను మోసం చేస్తున్న రైసు మిల్లులు

**● బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 10:** సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ నిన్న మునిపంపుల గ్రామంలో రైతుల ధాన్యం లారీలను నాగారం వాసవి రైస్ మిల్ వద్ద ఖాళీ చేయడానికి వెళ్ళగా రైస్ మిల్లు వారు ఖాళీ చేసుకోవడం లేదు రైతులు అధికారులకు తెలియజేయగా మండల అగ్రికల్చర్ అధికారులు రైస్ మిల్ వద్దకు వెళ్లి లారీ లోడును దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానికి తెలపగా మిల్లు యజమాని లారీలో ధాన్యంలో తాలు ఉన్నదని ముక్క పాయ ఉన్నదని ఆ ముక్క పాయ వల్ల ఆరు నెలల తర్వాత మా యొక్క రైస్ మిల్లులకు నష్టం జరుగుతుందని మేము దించుకోమని కరాకండిగా తెలియజేయడం జరిగింది రైతులు దించుకోవాలని రైస్ మిల్పై ఒత్తిడి చేయగా రైస్ మిల్లు వారు ఒక్క లారీ ధాన్యం లోడుకు 10 పది క్వింటాళ్లు కట్ చేసుకుని దించుకోవడం జరిగింది దీనితో గ్రామానికి చెందిన రైతులు బీసీ యాదయ్య కూనూరు లింగస్వామి గాది కృష్ణ పావిరాల నరేష్ కంబాలపల్లి కిరణ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చెందడం జరిగింది కావున వాసవి రైస్ మిల్ యజమానిపై వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి కటింగ్ లేకుండా ఆగి ఉన్న లారీలను వెంటనే దించుకొని రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైస్ మిల్ వద్దా ధర్నా కార్యక్రమం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండ రంగారెడ్డి ఏసబోయిన భిక్షం కొసని అంజయ్య నక్క సత్తయ్య నల్ల సైదులు కరెంకొండ గోవర్ధన్ అక్కెనపల్లి మల్లయ్య వంగాల సంపత్ గట్టు శేఖర్ రేముడాల వెంకన్న వంగాల బాబు వంగాల సాయి మెడబోయిన నరేష్ గట్టు బన్నీ తదితరులు పాల్గొనడం జరిగింది

## జనం బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడకు కవిత

**జాగృతి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**

**తెలంగాణ ఉద్యమ సీనియర్ మహిళా నాయకురాలు పందిర్ల పద్మావతి**




**తొలి అక్షరం/ మిర్యాలగూడ/నవంబర్ 10:** జనం బాటలో కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడకు మంగళవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విచ్చేస్తున్నారు. అని ఒక ప్రకటనలో పందిళ్ళ పద్మావతి తెలిపారు. జనం బాట కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు ఉద్యమ నాయకులు పాల్గొన్నారు

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 10:** 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీల నిజమైన ద్రోహి బిజెపి యే అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర బీజేపీ సర్కార్ షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర బీజేపీ సర్కార్ షెడ్యూల్ 9లో చేర్చి అమలు చేయకుండా తెలంగాణ బీసీ సమాజాన్ని ద్రోహం చేస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగా తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు తెలంగాణ సమాజం ముందు నాటకాలు ఆడుతూ బీసీలకు ద్రోహం చేస్తున్నారన్నారు. ఇంతవరకు రిజర్వేషన్లపై మోడీ దగ్గర మాట్లాడని ఈ బీజేపీ ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు మోడీ వద్దకు బిజెపి ప్రజాప్రతినిధులు ఢిల్లీ వద్దకు వెళ్లి కొట్లాడాలి అన్నారు బీసీలకు మద్దతుగా తెలంగాణ బిజెపి నేతలు రాజీనామా చేసేవరకు బీసీల పోరాటం ఆగదన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చేవరకు బీసీల పోరాటం ఆగదన్నారు. రానున్న కాలంలో రెండు కోట్ల బీసీ జనం మోడీ బిజెపి ప్రభుత్వంపై తిరగబడక తప్పదు అన్నారు. ఈకార్యక్రమంలో బిసి నేతలు రేషపల్లి నవీన్ మేక వీరన్న జలగం ప్రవీణ్ నక్క నాగార్జున గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ నిదిగొండ సత్యం తోట రమేష్ మేక వెంకటేష్ రాజు యాకయ్య వద్ది చరణ్ మారినేని మోహన్ రావు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలని చదివిస్తున్న ఉపాధ్యాయుడు

## పదిమందికి ఆదర్శంగా నిలిచిన పెద్దబోయిన మనీ



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 10:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఇద్దరు పిల్లలను తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల ఇంద్రపాలనగరంలో తన ఇద్దరు పిల్లలను చదివించడం ప్రభుత్వ పాఠశాల అంటే చానా గౌరవం ఉండడమే దీనికి నిదర్శనంనేటి రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొంది తమ పిల్లలను కాన్వెంట్ స్కూళ్లలో కార్పొరేట్ కళాశాలలో చదివిస్తున్న రోజుల్లో తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చిన కారణం చేత ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుంది అని భవిష్యత్ తరాలకు పునాదిగా ఉంటుంది అని తన పిల్లల్ని కూడా తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ నేడు ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రజలకు ఆదర్శంగా నిలిచినాడు నేడు ఎన్నో అవకాశాలు ఉన్న తాను మాత్రం ప్రభుత్వ పాఠశాలలను బతికించాలని పదిమందికి ఆదర్శంగా నిలవాలని తన ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించడం చాలా గొప్ప విషయమని మండలంలో ఒక్కరిద్దరూ ఇలాంటి ఉపాధ్యాయులు ఉండడం చాలా గొప్ప విషయం. మనీ సార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మార్పే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ సేవలు

- పింగిలి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 10:** జాతీయ సేవా పథకం కార్యకర్తలంతా సామాజిక సేవే పరమావధిగా పనిచేయాలని హనుమకొండ పింగిలి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి అన్నారు. తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 విభాగాల ఆధ్వర్యంలో మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరం సోమవారం తో ముగిసింది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, డాక్టర్ సుజాత లతో కలిసి ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడారు. సామాజిక సేవతోనే పరిపూర్ణ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్) దోహదపడుతుందన్నారు. సమాజ మార్పు కోసం విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కోరారు. వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోచయ్య మాట్లాడుతూ....జాతీయ సేవా పథకం విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించ డానికి దోహదపడుతుందని, ప్రత్యేక క్యాంపుల ద్వారా విద్యార్థులు అనేక సామాజిక అంశాలు నేర్చుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, రిటైర్డ్ హెచ్ఎంలు ఏ. కృష్ణారెడ్డి, ఏ. రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్ , ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ రవీంద్రారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. సునీల్, పాఠశాల ఇన్చార్జ్ హెచ్ఎం తనూజ, యాకూబ్ అలీ, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రానైట్ లారీ డ్రైవర్లకు కౌన్సిలింగ్..

- మద్యం సేవించి వాహనాలు నడపరాదు..
- డ్రైవర్లు తగినంత విశ్రాంతి తీసుకోవడం మంచిది...
- తొర్రూరు ఎస్సై గొల్లమూడి ఉపేందర్





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 10:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై నిరంతరం సంచరిస్తున్న గ్రానైట్ లారీల డ్రైవర్లకు తొర్రూరు ఎస్సై గొల్లమూడి ఉపేందర్ సోమవారం తొర్రూరు పట్టణంలోని దుబ్బ తండ భారత్ పెట్రోల్ బంక్ వద్ద కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ, గ్రానైట్ లారీ డ్రైవర్లు అధిక బరువుతో వాహనాలు నడపకూడదని, వాహనాల స్పీడును నియంత్రించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. వాహనం నడిపే ముందు తగినంత విశ్రాంతి తీసుకోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు. అదేవిధంగా గ్రానైట్ లారీల అనుమతిపత్రాలు, రవాణా చలాన్లు తనిఖీ చేసి, అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని డ్రైవర్లను ఆదేశించారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని ఆయన సూచించారు. అనంతరం వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఎక్కువ గుంతలమయంతో ప్రమాదాలు సంభవిస్తుండడంతో పోలీస్ అధికారులు స్పందించి జాతీయ రహదారిపై పడిన గుంతలను దగ్గరుండి తొర్రూరు ఎస్ఐ గొల్లమూడి ఉపేందర్ పూర్చించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, పరమేశ్, బావ్ సింగ్, మధు, అలాగే లారీ డ్రైవర్లు, క్లీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేవా తరుణి ఆధ్వర్యంలో మైక్ సెట్,పుస్తకాల పంపిణీ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) నవంబర్ 10:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని నాంచారి మదూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు రూ. 16 వేల విలువగల మైక్ సెట్,10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను క్లబ్ తరఫున పంపిణీ చేశారు. క్లబ్ సభ్యురాలు లయన్ అనుపమా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆమె ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మదూరు పాఠశాలలో రూ. 3 వేల విలువగల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 6,7 తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్,8,9 తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. అదే పాఠశాలలో చదువుతున్న విష్ణు అనే విద్యార్థికి ఐఐటి ఎగ్జామ్ ఫీజు కట్టి ఆ అబ్బాయి ఐఐటీలో సెలెక్ట్ అయ్యే విధంగా ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. డిస్టిక్ జీఎల్ టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వి శారద సహకారంతో మెంటల్ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ అవేర్నెస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరన్న,డిస్టిక్ జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద, ట్రెజరర్ లయన్ వేముల మంజుల,లయన్ స్వాతి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీత పనివారల సమస్యలను పరిష్కరించాలి

- గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్

**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 10:** రాష్ట్ర వ్యాప్త గీతపనివారల సమస్యలైన 13 కోట్ల ఎక్స్ గ్రేషియోలను, వృత్తి రిత్యా 50ఏండ్లు నిండిన గీతపనివారల కు ఫించన్లు వెంటనే మంజూరు చేయాలని, 560 జీవో ప్రకారం 5 నుండి 10 ఎకరాల భూమిని గీత సొసైటీలకు ఇవ్వాలని, ఇంకా అనేక రకాలైన సమస్యలను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ రోజు భువనగిరిలో జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు బయలుదేరిన రామన్నపేట మండల గీతపనివారల సంఘం మండల కమిటీ నాయకులు, పాల్గొన్న వారిలో గీతపనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, గీతపనివారల సంఘం సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కొమ్మాయిగూడెం గీతపనివారల నాయకులు బాలగోని నర్సింహ్మా, ఎర్ర నర్సింహ్మా, వీరమళ్ళ ముత్తయ్య, గంగాపురం సైదులు, కూనూరు నర్సింహ్మా, భూపతి నర్సింహ్మా, బత్తుల సత్తయ్య,నోముల వెంకటేష్, చెరుకు శివరాజ్, ఎర్ర బిక్షపతి, ఎర్ర సత్తయ్య, గంగాపురం యాదగిరి, గిరుకల ఢిల్లిబాబు, వీరమల్ల శేఖర్, గోపగోని గోపాల్, నోముల గోపాల్, చెరుకు లక్ష్మయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు..



# అందెశ్రీ మృతి తెలుగు సాహిత్యానికి లోటు

- అందెశ్రీకి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెట్ట రమేష్
- అందెశ్రీ మృతిపై ప్రగాఢ సంతాపం



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** ప్రసిద్ధ రచయిత కవి అందెశ్రీ మృతి తెలుగు సాహిత్య నికి తీరనిలోటని బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెట్ట రమేష్ అన్నారు. అందెశ్రీ తన రచనలతో పదాల, మాధుర్యంతో తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. కవి అందెశ్రీ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొంటూ.. జయ జయహే తెలంగాణ గీతంతో కోట్లాది మంది ప్రజలను సకలజనులను ఏకం చేసిన ఘనత అందెశ్రీధి అని అన్నారు. ప్రజల మనిషిగా పేదరికం దేనికి అడ్డు కాదని నిరూపించి తన రచనల ద్వారా ఎందరో మన్ననలను చూరగోన్న మహానుభావుడు అందెశ్రీ అని టిఆర్ఎస్ పార్టీ నాయకుడు జెట్ట రమేష్ అన్నారు. అందెశ్రీ అందరికీ ఆదర్శమని ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు తెలపారు.

# కవి రచయిత అందెశ్రీ మరణం ఎంతో బాధాకరం

**- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జెట్ట మహేందర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జనని జయ కేతనం అని మనందరికీ ఆ పాటను పరిచయం చేసిన గొప్ప రచయిత మంచి మనసున్న అటువంటి వ్యక్తి ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలను నిర్వహించిన కవి రచయిత అందెశ్రీ మరణం చాలా బాధాకరం వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. మాకందరికీ చాలా బాధాకరమైనటువంటి మహర్షి అందెశ్రీ మీకు శతకోటి జోహార్లు కాంగ్రెస్ యువ నాయకుడు జెట్ట మహేందర్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

# అందెశ్రీ ఆకస్మిక మరణ తెలుగు సాహిత్యనికి లోటు

**టిఆర్ఎస్ యువ నాయకుడు అందె మహేశ్వర్**

**అందెశ్రీ మృతి పై ప్రాగడ సంతాపం**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయ హే తెలంగాణ" రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం. తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా "జయ జయ హే తెలంగాణ" ప్రకటించిన రోజున అందెశ్రీ కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్విగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదీ. అందెశ్రీ కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ యువ నాయకుడు అందె మహేశ్వర్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కి ఘన నివాళులు



**తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 10:** ప్రముఖ కవి గేయ రచయిత తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కీ రామన్నపేట మండలం నీరునెముల గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి అనంతరం సామాజిక కార్యకర్త నోముల యాదగిరి మాట్లాడుతూ 1961 జులై నెల 18 వ తేదీన వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో అందెశ్రీ జన్మించారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ సమాజాన్ని తట్టి లేపిన అందెశ్రీ, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రచించి తెలంగాణ ప్రజలకు అందించారు తెలంగాణ గేయం కోట్లాదిమంది ప్రజలను తట్టిలేపింది తన రచనలలో మరో అద్భుతమైన పాట వారు మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అని మానవ సంబంధాలను గుర్తు చేస్తూ ఇలాంటి ఎన్నో అద్భుతమైన పాటలు రచించారు ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని వారు అన్నారు. చల్ల సత్య ప్రకాష్, నాగటి మహేష్, చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి రాకేష్, నోముల సైదులు, మానుపాటి రాములు, నోముల శంకర్, సుర్వి వెంకన్న, చిప్పలపల్లి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ వీరుడా... అందుకో వందనం

### అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన నివాళి కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 10:** తెలంగాణ ఆత్మను పదాల్లో మలిచిన సాహితీ మూర్తి, ఉద్యమ గీతకారుడు అందెశ్రీ ఇక లేరన్న వార్త తెలంగాణ అంతటా దిగ్భ్రాంతిని కలిగించింది."జయ జయహే తెలంగాణ" అంటూ రాష్ట్ర గీతం రాసిన ఆ చెయ్యి ఇక లేరని అనుకోవడం నమ్మశక్యం కాని విషాదం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ...అందెశ్రీ తెలంగాణ ఉద్యమానికి సాహిత్య రూపం. ఆయన అక్షరాలు తెలంగాణ ఆత్మని మోసుకొచ్చాయి. ఆయన మరణం రాష్ట్రానికి, సాహిత్య రంగానికి అపార నష్టం" అన్నారు.అందెశ్రీతో తనకు ఉన్న అనుబంధాన్ని స్మరించుకుంటూ ఎమ్మెల్యే శంకర్ చెప్పారు .ఉద్యమ దశలో ఆయన పాటలు మాకు ప్రేరణగా నిలిచాయి. జయ జయహే తెలంగాణ గీతంతో కోట్లమంది హృదయాల్లో జ్యోతి వెలిగించారు. గత ప్రభుత్వం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకపోవడం బాధాకరం. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను గౌరవప్రదంగా సత్కరించి తగిన గుర్తింపు ఇచ్చారు. అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండదండగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.

**పల్లెలో పాడిన కవి... ప్రపంచం గుర్తించిన సాహితీ రత్నం** కాంగ్రెస్ సీనియర్ నేత పి. రఘునాయక్ మాట్లాడుతూ ...గొర్రెల కాపరిగా మొదలైన ఆయన జీవనప్రయాణం భవన నిర్మాణ కార్మికుడిగా కొనసాగినా, అక్షరాల శక్తితో సాహిత్యలోకంలో చరిత్ర సృష్టించారు అన్నారు.తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ రాసిన కీర్తి ఆయనదే అని,మాయమైపోతున్నడమ్మా పాటతో ప్రజల్లో విశేష గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.ఆశువుగా కవిత్వం చెప్పడంలో అందెశ్రీ అసాధారణ ప్రతిభావంతుడు అని, సినీ సాహిత్య రంగాలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని రఘునాయక్ వివరించారు.

**అందెశ్రీకి లభించిన గుర్తింపులు** 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం,2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్,2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం,2022లో జానకమ్మ జాతీయ పురస్కారం,2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కారం,అదనంగా లోక్నాయక్ పురస్కారం, కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ కూడా అందుకున్నారు.శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, సీనియర్ నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ముబారక్ అలీ ఖాన్, చంద్రశేఖర్, గోదా మాధవులు, శ్రీను నాయక్, సయ్యద్ ఖదీర్, దిలీప్, మురళీమోహన్ అప్పి, జంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీహార్ నాడి ఎవరికి అనుకూలం

- **తేజస్వీ పాచిక పారేనా**
- **ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా**



**పాట్నా,నవంబర్10:** మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు. ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్తంవ, భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిరకాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజీవితం గడిపి ప్రస్తుతం వయసుమీద పడడంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనుడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేక పోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించుకున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్. ఆయనా ఇప్పుడు వృద్ధాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలసి రాజకీయాలు చేశారు. తరవాత విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బిహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సష్టిస్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత జయపతాక ఎగురవేయగలడా సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు.ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్ధాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుదిదశ ఎన్నికలు జరుగున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరిని తిరస్కరిస్తారో 14న తేలనుంది.

# దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

- **అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం**



**వాషింగ్టన్,నవంబర్10:** దక్షిణా ఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరఫున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు . నవంబర్ 22–23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

## 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు

- **షట్‌డౌన్ నుంచి బయటపడే దశలో అమెరికా**

**వాషింగ్టన్,నవంబర్10:** అమెరికాలో నెలకొన్న ప్రభుత్వ షట్‌డౌన్ మేఘాలు వీడిపోనున్నాయి. దీనికి అనుకూలంగా ఆ దేశ సెనెట్ ఓటింగ్ జరిగింది. కొందరు డెమోక్రాట్లు కూడా అనుకూలంగా ఓటు వేయడంతో 40 రోజుల పాటు నిలిచిపోయిన ప్రభుత్వ కార్యకలాపాలు తిరిగి ప్రారంభం కానున్నాయి. అమెరికా ప్రభుత్వానికి నిధుల విడుదలకు సంబంధించిన బిల్లులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కాంగ్రెస్‌కు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మొదలైన షట్‌డౌన్ ఆదివారం నాటికి 40వ రోజుకు చేరుకుంది. దేశవ్యాప్తంగా విమాన సేవలకు అంతరాయం కలగడంతో ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి సెనెటర్లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా షట్‌డౌన్ ముగించే దిశగా తొలిఅడుగు పడింది. ట్రంప్, రిపబ్లికన్లు ప్రతిపాదించిన ఓ డీల్‌కు కొందరు డెమోక్రాట్లు సానుకూలంగా స్పందించారు. చివరి నిమిషంలో టెక్సాస్ సెనెటర్ జాన్ కార్నిన్ ఓటుతో తీర్మానానికి అనుకూలంగా 60 ఓట్లు వచ్చాయి. సెనెట్‌లో రిపబ్లికన్ సభ్యుల సంఖ్య 53 కాగా.. డెమోక్రాట్ల సంఖ్య 45, ఇద్దరు స్వతంత్రులు ఉన్నారు. అక్కడ బిల్లు ఆమోదం పొందాలంటే 60 ఓట్లు రావాలి. ఇప్పుడు కనీసం ఎనిమిది మంది డెమోక్రాట్లు మద్దతు ఇచ్చారు.అమెరికాలో షట్‌డౌన్ మొదలైతే ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. 1981 నుంచి అక్కడి ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. 2018–19 మధ్య దాదాపు 35 రోజులపాటు మూతపడగా.. అప్పటికి అదే సుదీర్ఘ షట్‌డౌన్. ట్రంప్ హయాంలో ప్రభుత్వ సేవలు నిలిచిపోవడం ఇది మూడోసారి. ఇప్పుడు తాజా షట్‌డౌన్‌కు తెరపడే దిశగా అడుగులు పడ్డాయి.




## కేరళలో కూలిన వాటర్ ట్యాంకర్

- **ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి చేరిన నీరు**
- **హఠాత్ పరిణామంతో భయాందోళనలో ప్రజలు**

**కొచ్చి,నవంబర్10:** కేరళ వాటర్ అథారిటీ ఫీడర్ ట్యాంక్ సోమవారం తెల్లవారుజామున ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో ఆయా ప్రాంతాల్లో పలు ఇళ్లలోకి నీరు చేరింది. నీటి తాకిడికి పలు ఇళ్లు కూలిపోయాయి. దీంతో అనేక ఇళ్లు వరదలో చిక్కుకున్నాయి. ఈ హఠాత్ పరిణామంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నీరు ఉధృతంగా రావడంతో పలు ఇళ్ల పైభాగాలు కూలిపోయాయని.. అనేక వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయని అధికారులు పేర్కొన్నారు. కేరళలోని తమ్మనం అనే ప్రాంతంలో ఉన్న కేడబ్ల్యూఏ నీటి ట్యాంక్ కూలడంతో 1.38 కోట్ల లీటర్ల నీరు ఒక్కసారిగా జనావాసాలపై గుమ్మరించి నట్లు పడిపోయింది. తెల్లవారుజామున 2 గంటలకు కేడబ్ల్యూఏ ఫీడర్ పంప్ హౌస్‌లోని వాటర్ ట్యాంక్‌లో కొంత భాగం కూలిపోవడం తో ఈ సంఘటన జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇళ్లల్లోకి భారీగా నీరు చేరడంతో అనేక ఎలక్ట్రిక్ పరికరాలు, ఫర్నిచర్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. సమీపంలోని ఆరోగ్య కేంద్రంలోకి నీరు చేరడంతో పెద్ద మొత్తంలో మందులు, వైద్య పరికరాలు పాడైనట్లు అధికారులు తెలిపారు. ఈ ట్యాంక్‌ను 50 ఏళ్ల క్రితం నిర్మించారని.. దీనినుంచి కొచ్చి, త్రిపునితుర ప్రాంతాలకు నీరు సరఫరా అవుతుందని ఎర్నాకుళం ఎమ్మెల్యే వినోద్ వెల్లడించారు. వరద వల్ల ప్రభావితమైన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని కేడబ్ల్యూఏను కోరారు. కొచ్చి, ఇతర ప్రాంతాలకు నీటి సరఫరా కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు కేడబ్ల్యూఏ అధికారులు తెలిపారు.